# గంగమ్మ ఒడికి గణపయ్య

-శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు..

**నారాయణఖేడ్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

శ్రీభక్త మార్కండేయ ఆలయంలో సోమవారం నిర్వహించిన వినాయకుని శోభాయాత్ర కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఆ విఘ్నేశ్వరుని కృపను పొందాలని ఆదివారం శ్రీభక్తమార్కండేయ ఆలయకమిటీ సభ్యులు, బాధ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం వారు మాట్లాడుతూ శ్రీభక్తమార్కండేయ ఆలయంలో రెండవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుడు ఐదు రోజులపాటు ప్రత్యేకపూజలను చేసిన అనంతరం వినాయకుడి శోభాయాత్ర కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం అంగరంగవైభవంగా ఆలయ కమిటీ సభ్యులు, బాధ్యులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో భక్తులు, పద్మశాలి కులబాంధవులు అధికసంఖ్యలో పాల్గొని శోభాయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# దైవక్షేత్రాలకు నర్సాపూర్ నుండి ఆర్టీసీ టూర్ ప్యాకేజీ

**నర్సాపూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

నర్సాపూర్ ఆర్టీసీ డిపో నుండి భక్తుల సౌకర్యార్థం దైవక్షేత్రాలకు వెళ్లడానికి నర్సాపూర్ ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక టూర్ ప్యాకేజీని నడుపుతున్నామని నర్సాపూర్ ఆర్టీసీ డిపో ఇన్చార్జి మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల సెప్టెంబర్ 6న నర్సాపూర్ డిపో నుండి ప్రత్యేక ప్యాకేజీ టూర్ బస్ బయలుదేరి సంగారెడ్డి జిల్లాలోని ప్రముఖ దైవక్షేత్రాలైన ఝురాసంగం, రేజింతల్, సిద్ధివినాయక ఆలయాలతోపాటు బీదర్‌లోని శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రాలకు ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 6న ఉదయం ఏడు గంటలకు నర్సాపూర్ నుండి బయలుదేరి అదే రోజున మరల తిరిగి సాయంత్రం 7 గంటల వరకు చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ ఆర్టీసీ బస్సు టూర్ ప్యాకేజీ ధర ఒక్కరికి 380 రూపాయలు కాగా పిల్లలకు రూ.200 చార్జీ నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తిగల భక్తులు పూర్తి వివరాల కోసం 9491634420, 9701724155 ఫోన్ నెంబర్లకు ఫోన్‌చేసి సంప్రతించగలరని తెలిపారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థికి ఘనస్వాగతం పలికిన ఎంపిలు



జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎంపిలు

**నారాయణఖేడ్, ఆగస్టు 31 ప్రభాతవార్త:**

హైదరాబాద్‌లో ఆదివారం రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ప్రతిపక్ష ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఘనస్వాగతం లభించింది. జహీరాబాద్ ఎంపి సురేష్ కుమార్ శెట్కార్, ఇతర ఎంపిలు మల్లు రవి, బలరాంనాయక్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్‌యాదవ్, ప్రోటోకాల్ చైర్మన్ హరకర వేణుగోపాల్, కార్పొరేషన్ చైర్మన్ ఫెయిమ్ కలిసి ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించారు.

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న నర్సాపూర్ బిజెపి నాయకులు

**నర్సాపూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

బిజెపి పార్టీ మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నర్సాపూర్ పట్టణంలో ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించగా బిజెపి నాయకులందరూ వీక్షించారు. ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సందేశమిస్తూ భారతదేశంలో బిజెపి ప్రభుత్వం హయాంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, చేపట్టే అభివృద్ధి సంక్షేమపథకాలను క్లుప్తంగా వివరించారు. యువత భారతదేశ ఔన్నత్యాన్ని సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచం నలుమూలల వ్యాప్తింపజేసేందుకు కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సందేశం ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నీలి నగేష్, పట్టణ అధ్యక్షులు నీరుడి చంద్రయ్యల ఆధ్వర్యంలో నాయకులందరూ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చేష్‌యాదవ్ మాజీ ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ హెచ్.వి.రమణారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు, బోర్‌వెల్ రాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదగిరి, బిజెపి సీనియర్ నాయకులు నాగేష్‌గౌడ్, బూత్ అధ్యక్షులు మహేందర్, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, బిజెపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



అరెస్టు చేసిన అనంతరం పోలీస్‌స్టేషన్‌లో బిజెపి నాయకులు

**రాయపోల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

దేశ ప్రధాని నరేంద్రమోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలుచేసిన కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బిజెపినాయకులు డిమాండ్‌చేశారు. ఆదివారం దేశప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో రాయపోల్ మండలకేంద్రంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రధానికి ఇతర దేశాల అధ్యక్షులు, ప్రజలు నీరాజనం పడుతుంటే రాహుల్‌గాంధీ దేశప్రధాని తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బహిరంగ క్షమాపణ చెప్పకుంటే బిజెపి అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మాదాసు వెంకట్‌గౌడ్, మండల ప్రధానకార్యదర్శులు నీల స్వామి, అంతన్నగారి గణేష్, మాజీ మండల అధ్యక్షులు రాజాగౌడ్, మండల సీనియర్‌నాయకులు భాస్కర్‌రెడ్డి, యువమోర్చా నాయకులు సుఖేందర్‌రెడ్డి, మండల సీనియర్‌నాయకులు వెంకట్‌గౌడ్, నాయకులు రాజిరెడ్డి, బీరప్ప, నామసాని స్వామి, రమేష్, కుమార్, నితిన్, స్వామి పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ హయాంలోనే గజ్వేల్ అభివృద్ధి

-వైస్ ఎంపిపిల రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దేవి రవీందర్

**గజ్వేల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ రూపురేఖలు మారిపోయాయని వైస్ ఎంపిపిల రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. ఆదివారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు, సీనియర్ నాయకులు ఉప్పల మెట్టయ్య, మర్కంటి కనకయ్యలతో కలిసి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో గజ్వేల్‌కు 180 కోట్ల రూపాయలను మంజూరు చేస్తే అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిధులను కొడంగల్ నియోజకవర్గానికి తీసుకెళ్లారని విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో 240 కోట్లతో రింగ్ రోడ్డును నిర్మించగా మిగిలిపోయిన 100 మీటర్ల రోడ్డును కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి చేయలేదన్నారు. ప్రజ్ఞాపూర్ ఊర చెరువు మత్తడి నుండి క్యాసారం చెరువులకు వెళ్లే నాలా నిర్మాణం కోసం గతంలో కెసిఆర్ ప్రభుత్వం 14 కోట్లతో ఎస్టిమేట్ కాపీలను తయారుచేయగా అవి ఇరిగేషన్ ఆఫీస్‌లో పెండింగ్‌లో ఉన్నాయని, మీకు చిత్తశుద్ధి ఉంటే కెసిఆర్ హయాంలో మంజూరుచేసిన 180 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, నాయకులు అహ్మద్, స్వామిచారి, హనుమంతరెడ్డి, మద్ది నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికీ అర్థంకాకుండా రాస్తే ఏం ఉద్యోగం చేస్తున్నట్లు?

-ఓపి రిజిస్టర్లు డిఎంఅండ్‌హెచ్‌ఓకు చూపించి కఠినచర్యలు తీసుకుంటా
-జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి (మద్దూరు):**

మద్దూరు మండల పరిధిలోని లద్నూరు పిహెచ్‌సిని జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో స్టాఫ్ నర్సు సవిత, అటెండర్ మాత్రమే విధుల్లో ఉండడంతో మెడికల్ ఆఫీసర్లు మహేందర్, అర్జున్‌రాజు, ఆప్తల్మాలజిస్టు భాస్కర్‌రెడ్డిల ఓపి రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్ తేదీల వారీగా లేనందున ఫార్మసీ రిజిస్టర్, మెడికల్ ఆఫీసర్ ఓపి రిజిస్టర్ మ్యాచ్ కావట్లేదని అసలు డాక్టర్లు క్రమం తప్పకుండా విధులకు వస్తున్నారా లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మెడికల్ ఆఫీసర్ రాసే ఓపి రిజిస్టర్ ఎవరికీ అర్థంకాకుండా రాస్తే ఏం ఉద్యోగం చేస్తున్నట్లని డిఎంఅండ్‌హెచ్‌కు రిజిస్టర్లు చూపించి కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రోగులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం చేయించుకోవాలన్నారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలో గ్రామాల్లో పబ్లిష్ చేసిన ఓటరు జాబితాపైన అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.



పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

# తగ్గని వరద ఉధృతి

-ఇన్‌ఫ్లో 76736 క్యూసెక్కులు
-కొన్యాల వంతెనపై వరద నీరు



సింగూరు ప్రాజెక్టు దృశ్యం

**పుల్‌కల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

సింగూరు ప్రాజెక్టుకు వరద ఉధృతి తగ్గడం లేదు. ప్రాజెక్టుకు ఎగువన ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భారీగా వరదనీరు వచ్చి సింగూరు ప్రాజెక్టులో చేరుతోంది. ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 76736 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో 76088 క్యూసెక్కులు నమోదయింది. ప్రాజెక్టులోని నీటి వరద ఉధృతంగా వస్తుండటంతో ప్రాజెక్టు 7 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. మంజీరా జలాశయం వద్ద ఆరు గేట్లు ఎత్తి ఘనపురం ప్రాజెక్టుకు వదులుతుండటంతో మంజీరానది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటకూరు సమీపంలోని మంజీరా నదిపై కొన్యాల వద్ద నిర్మించిన వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తున్నాయి. చౌటకూరు, అందోలు, హత్నూర మండలాల మధ్య రాకపోకలు ఆగిపోయాయి. ఇదిలా ఉండగా మంజీరానది తీర ప్రాంత శివారు భూముల్లో సాగవుతున్న పంటలు నీటి పాలయ్యాయి.

# రిజర్వాయర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

-తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె.హైమావతి

**కొమురవెల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదివారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. నర్మేట దగ్గర బొమ్మకురు నుంచి వాటర్ లిఫ్ట్ చేసి రిజర్వాయర్‌లో నీరు నింపుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ముందుగా ప్రాజెక్టు ఎఫ్‌టిఎల్ పరిధి పరిశీలించి ప్రాజెక్ట భూమిని కబ్జా కాకుండా మానిటర్ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వాటర్ లిఫ్ట్ పంపులు, వాటర్ ఓవర్‌ఫ్లో సిస్టమ్‌ను పరిశీలించారు. రిజర్వాయర్ మెయింటైన్ కట్టపైన చెట్లు తొలగించడం, శుభ్రంచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆమెవెంట ఎస్‌ఐ రాజు, ఆర్‌ఐ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



తపాస్‌పల్లి రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

# రాహుల్‌గాంధీ చిత్రపటం దగ్ధం

-రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలకు బిజెపి నాయకుల నిరసన



నర్సాపూర్‌చౌరస్తాలో రాహుల్‌గాంధీ చిత్రపటాన్ని దగ్ధంచేస్తున్న దృశ్యం

**నర్సాపూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ఎంపి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి నర్సాపూర్ అసెంబ్లీ శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఆదివారం నర్సాపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ చిత్రపటాన్ని దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ప్రచార యాత్ర కార్యక్రమంలో భాగంగా దర్భాంగాలో ఆయన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపైన అసభ్యకరమైన పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేశాడని మండిపడ్డారు. ఈ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా స్థానిక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ చిత్రపటాన్ని దగ్ధం చేశామని తెలిపారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్‌యాదవ్ రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్‌గౌడ్, జిల్లా కార్యదర్శి బాలరాజు, మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్, యాదగిరి, ఎర్రగొల్ల రమేష్‌యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ హెచ్.వి. రమణారావు, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, మండల అధ్యక్షులు నీలి నాగేష్, పట్టణ అధ్యక్షులు చంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాన్ని రాజు, బోర్‌వెల్ రాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్‌గౌడ్, పట్టణ ఎస్టీ మోర్చా అధ్యక్షులు బబ్బూరి కృష్ణ, మండల నాయకులు నాగేష్‌గౌడ్, యాదగిరి బూత్ అధ్యక్షులు, శ్రీనివాస్, నర్సింలు, రాజు, బిజెవైఎం నాయకులు అరవింద్ వాల్‌దాస్, శ్యామ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీధర్, పూర్ణచందర్, ప్రదీప్, మనోజ్, సిద్ధార్థ, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లారీ, కారు ఢీ ఇద్దరు యువకుల మృతి



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు దృశ్యం

**జహీరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

ఎదురెదురుగా వస్తున్న లారీ, కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన ఆదివారం జహీరాబాద్ నుంచి బీదర్ పట్టణం వైపు వెళ్లే దారిలోని రైల్వేగేటు సమీపంలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్‌ఐ వినయ్ కుమార్ కథనంప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జహీరాబాద్ పట్టణంలోని ఆనంద్‌నగర్ కాలనీకి చెందిన వెంకట్, సాయిలు మారుతి కారులో న్యాల్‌కల్ మండలంలోని ముంగి గ్రామ శివారులోని ఆదిలక్ష్మి ఆశ్రమానికి వెళుతున్న క్రమంలో బీదర్ నుంచి జహీరాబాద్ వెళుతున్న లారీ కారును బలంగా ఢీకొందన్నారు. కారులో ప్రయాణిస్తున్న వెంకట్, సాయిలు అక్కడికక్కడే మృతిచెందారన్నారు. విషయం తెలుసుకున్న పట్టణ సిఐ శివలింగం, ఎస్‌ఐ వినయ్‌కుమార్‌లు మృతదేహాలను నుజ్జునుజ్జయినకారులో నుంచి బయటకు తీసేందుకు పడరానిపాట్లు పడాల్సివచ్చింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

## ఫైనాన్స్ వేధింపులు భరించలేక రైతు ఆత్మహత్య

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

సిద్దిపేటరూరల్ మండలపరిధిలోని చింతమడకలో ఆదివారం ఓరైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్థులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫైనాన్స్ వేధింపులు భరించలేక రైతు ఆర్. శ్రీనివాస్ (54) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. ఈమేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రెండు బైకులు ఢీ ఒకరి పరిస్థితి విషమం

**చౌటకూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

చౌటకూర్ మండల పరిధిలోని జాతీయ రహదారి 161పై ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఒకరికి గాయాలు కాగా మరొకరి పరిస్థితి విషమంగా వుంది. బద్రిగూడెంకు చెందిన చింతా బిక్షపతి ఆదివారం రాత్రి చౌటకూరు నుంచి బద్రిగూడెం వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరో బైకు ఢీకొనడంతో మరో బైకుపై వస్తున్న నర్సిములుకు గాయాలు కాగా బిక్షపతికి తీవ్రగాయాలు కావడంతో 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

## కారు-బైకు ఢీ, ఒకరికి గాయాలు

**చౌటకూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

చౌటకూరు సమీపంలోని 161 జాతీయ రహదారిపై గల ఫ్లైఓవరుపై బైకు కారు ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైనాయి. ఫ్లైఓవర్‌పై నుంచి జోగిపేట వైపు వెళ్తున్న కారును వెనుక నుంచి వస్తున్న బైకు ఢీకొట్టింది. బైకు నడుపుతున్న వ్యక్తికి గాయాలు కావడంతో జోగిపేట సిఐ అనిల్‌కుమార్ సంఘటన స్థలంలో గాయపడిన వ్యక్తిని 108 వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పోగొట్టుకున్న ఫోన్లు బాధితులకు అందజేత



బాధితులకు ఫోన్‌లు అందజేసిన సిఐ రవికుమార్

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

గజ్వేల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల నుండి పోగొట్టుకున్న, దొంగలించబడిన 16 మొబైల్ ఫోన్‌లను సిఈఐఆర్ టెక్నాలజీతో రికవరీ చేయగా ఆ ఫోన్‌లను జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం సిఐ రవికుమార్, ఎస్‌ఐ రఘుపతిలు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోతే వెంటనే సిఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టవచ్చని తెలిపారు. పోగొట్టుకున్న ఫోన్‌లను పట్టుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిఈఐఆర్ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని, దీని ద్వారా పోయిన ఫోన్‌లు మళ్ళీ దొరుకుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, బాధితులు పాల్గొన్నారు.

# ఒకరోజు ముందే నిమజ్జనం

## చంద్రగ్రహణం కారణంగా 7వ తేదీకి బదులు 6న శోభాయాత్ర



హైదరాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:
నగరంలో అత్యంత వైభవంగా జరిగే ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం

పై ఉత్సవ కమిటీ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది చంద్రగ్రహణం కారణంగా నిమజ్జనాన్ని ఒక రోజు ముందుగానే నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 7వ తేదీన నిమజ్జనం జర గాల్సి ఉండగా,అదేరోజు చంద్రగ్రహణం ఉండటం తో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సెప్టెంబర్ 7న గ్రహణం ఉన్నందున, ఒక రోజు ముందుగా అంటే సెప్టెంబర్ 6వ తేదీ, శనివారమే మహాగణపతి శోభాయాత్రను నిర్వ హించి, నిమజ్జనం పూర్తి చేయనున్నట్లు నిర్వాహ కులు వెల్లడించారు. ఈ మార్పును భక్తులు గమనించాలని వారు సూచించారు.

**ఖైరతాబాద్ గణేషుని దర్శనానికి పోటెత్తిన భక్తులు..**

ఖైరతాబాద్ బడా గణేషుని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. వారాంతం కావడంతో 'విశ్వశాంతి మహాశక్తిగణపతి' దర్శించు కునేందుకు నగర నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఆదివారం ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. పరిసర ప్రాంతాలు కోలాహలంగా మారాయి. భక్తుల సౌకర్యార్థం మూడు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. బడా గణేషుని దర్శించు కునేందుకు నగరంతో పాటు తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి పరి స్థితిని నిరంతరం పర్యవేక్షి స్తున్నారు.

భక్తుల రద్దీ ప్రభావం ప్రజా రవాణా వ్యవస్థపై, ముఖ్యంగా మెట్రో సేవలపై స్పష్టంగా కనిపి స్తోంది. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ ప్రయాణికు లతో కిక్కిరిసిపోయింది. టికెట్ కౌంటర్ల వద్ద భారీ క్యూలు ఏర్పడగా, ఆన్లైన్ టికెటింగ్ వ్యవస్థలోనూ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ప్రయాణికులు కొంత అసౌకర్యానికి గురయ్యారు. ఆర్టీసీ బస్సు ల్లోనూ ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగింది.

# తండ్రి ఎన్‌టిఆర్ బాటలోనే తనయుడు

### టిడిపి సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా

**ధర్నాచౌక్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు అడుగు జాడల్లో నడుస్తూ ఆయన దాతృత్వాన్ని పునికి పుచ్చుకొన్న అగ్రశ్రేణి కథానాయకుడు బాలకృష్ణ మరో సారి తన ఉదారత చాటుకుని తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారని ఆ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. వరద ధాటికి సర్వం కోల్పోయిన రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వరద బాధితుల సహాయార్థం 50 లక్షల విరాళాన్ని తెలంగాణ సీఎం సహాయనిధికి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణలో గత కొద్ది రోజులుగా కురిస్తున్న భారీ వర్షాల వల్ల అనేక ప్రాంతాలు జలమయమయి దెబ్బతిన్నాయి. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలో వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా వరకు పల్లెలు జలమయ మయ్యాయి, ఎంతో మంది తమ ఇళ్లు కోల్పోయారు. మరి కొందరు ఆహారం, తాగునీటి కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ కష్టకాలంలో బాధితులకు అండగా నిలిచేందుకు సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముందుకు వచ్చారు. కకావికలమైన కామారెడ్డికి అండగా నిలిచారు. వరద ధాటికి సర్వం కోల్పోయిన బాధితుల సహాయార్థం 50 లక్షల విరాళాన్ని తెలంగాణ సీఎం సహాయనిధికి ప్రకటించారు. కేవలం విరాళం ఇచ్చి వెనక్కు తగ్గను, ఇంకా మున్ముందు వారిని పూర్తిస్థాయిలో ఆదుకునేందుకు ముందుంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, బాలరాజుగౌడ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ 'మోసాలు ఫుల్.. రికవరీ నిల్'

*** ఆర్థిక నేరగాళ్ల ఉచ్చులో అమాయకులు * కేటుగాళ్లకు వరంగా మారిన మధ్యతరగతి ప్రజల సొంతింటి కల**

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** గ్రేటర్‌పరిధిలో ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో రియల్ ఎస్టేట్ సంస్థలు చేస్తున్న మోసాలు బయటపడుతున్నా వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. రియల్ మోసాలపై వందల సంఖ్యలో కేసులు నమోదవుతున్నా.. రూ.వేల కోట్ల కుంభకోణాలు జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. కేసు నమోదైన సమయంలో మాత్రమే హడావిడి ప్రదర్శించే యంత్రాంగం రికవరీలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారని ఎద్దేవా చేస్తున్నారు. అయితే కొద్దికాలంగా స్థిరాస్తి వ్యాపారం ప్రతికూల పరిస్థితుల్లో ఉండటంతో గ్రేటర్ పరిధిలో రియల్ ఎస్టేట్ మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. సాహితీ ఇన్‌ఫ్రా మొదలు భారతీ బిల్డర్స్, ఆర్ గ్రూప్, ఫార్చ్యున్ 99, విఖ్యాత్, భువన్‌తేజ, సువర్ణభూమి వరకూ బోలెడన్ని సంస్థలు కస్టమర్లను నట్టేటా ముంచాయి. ప్రతి సంవత్సరం రూ. సుమారు 3 వేలకోట్ల రియల్ మోసాలు జరుగుతున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.




**రంగు రంగుల బ్రోచర్లతో మాయజాలం...**

మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను బిల్డర్లు ఆసరాగా చేసుకుంటున్నారు. ఇంకేముంది సెలబ్రిటీలతో పెద్దఎత్తున ప్రకటనలు చేస్తూ కస్టమర్లను ఆకర్షిస్తున్నారు. అందమైన రంగురంగుల బ్రోచర్లతో సామాజిక మాధ్యమాలలో తెగ ప్రచారం చేస్తున్నారు. ప్రీలాంచ్ ఆఫర్, బై బ్యాక్ స్కీమ్ లతో ఆకాశంలో మేడలు కడుతున్నారు. కమీషన్, ఫారిన్ ట్రిప్‌లను అందిస్తూ ఏజెంట్ల ద్వారా కస్టమర్ల నుంచి రూ. కోట్లు వసూలు చేసి రాత్రికి రాత్రే బిచాణా ఎత్తేస్తున్నారు. ప్రత్యేక కాల్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని కస్టమర్లకు ఫోన్లు చేస్తూ ఆఫర్లను ప్రకటిస్తూ బుట్టలో వేసుకుంటున్నారు. ఆ భారీ ప్రచారాన్ని నమ్మి మధ్యతరగతి ప్రజలు పెట్టుబడి పెడుతున్నారు.

**ఫ్రీ గిఫ్ట్ ఇస్తామంటూ గాలం...**

షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్స్, హోటల్స్ తదితర జనాలు గుమిగూడే ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులు 'మా కంపెనీ యానివర్సరీ' సందర్భంగా లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలకు ఫ్రీ గిఫ్ట్ ఇస్తామంటూ ఫోన్ నంబర్ తదితర వివరాలు సేకరిస్తారు. మారునాడు కంపెనీ ప్రతినిధులు ఫోన్‌చేసి మీరు మా లక్కీ డ్రాలో సెలెక్ట్ అయ్యారు పలానా లోకేషన్‌కు వచ్చి గిఫ్ట్ తీసుకెళ్లాలంటూ చెబుతారు. ఫ్రీ గిఫ్ట్ వచ్చిందంటూ ఆశపడి తీసుకోవడానికి వెళ్తే.. అక్కడ ముందుగానే ఏర్పాటు చేసిన మార్కెటింగ్ సిబ్బంది తమ సంస్థ గురించి వివరిస్తూ, యానివర్సరీ సందర్భంగా విజేతలుగా గెలుపొందిన కపుల్స్‌కు అతి తక్కువ ధరకే ప్లాట్లను విక్రయిస్తున్నామని మాయమాటలు చెప్పి ప్రజలను పెట్టుబడులు పెట్టేలా ఆకర్షిస్తారు.

**ప్రీలాంచ్, బై బ్యాక్‌లు చట్ట విరుద్ధం...**

ప్రీలాంచ్ ఆఫర్, బై బ్యాక్ వంటి ఏ స్కీమ్ లైనా సరే రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ ఆథారిటీ(రెరా) నిబంధనలకు విరుద్ధం. రెరాలో నమోదు చేయకుండా ప్రకటలను, విక్రయాలు చేయకూడదు. నిబంధనలను అతిక్రమించే బిల్డర్లు, ఏజెంట్లు, నిర్మాణ సంస్థలకు జరిమానా తప్పదు. తొలిసారి తప్పిదానికి ప్రాజెక్ట్ వ్యయంలో 10 శాతం జరిమానా, అదే తప్పు పునరావృతమైతే మాత్రం ఏకంగా మూడేళ్ల జైలు శిక్ష ఉంటుందని రెరా అధికారి తెలిపారు.

**ఇటీవల జరిగిన మోసాలు...**

1. ఏవీ ఇన్‌ఫ్రాకాన్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీ భారీ మోసానికి పాల్పడింది. బై బ్యాక్ స్కీంపేరుతో తమ సంస్థలో పెట్టుబడులు పెడితే డబుల్ అమౌంట్ ఇస్తామని, అమౌంట్ ఇవ్వకపోతే ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయిస్తామని హామీ ఇచ్చింది. ఇంకేముంది వస్తే రెట్టింపు లాభం, లేకపోతే ల్యాండ్ ఎలాగో మిగులుతుంది కదా అని ఆశపడ్డ జనం ఎగబడి మరీ పెట్టుబడులు పెట్టారు. సుమారు 500 మంది బాధితులను మోసగించి రూ. 200 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టించి అనంతరం బోర్డు తిప్పేసింది.

2. మాజీ ఐఏఎస్ అధికారి ఆర్పీసింగ్ 'ఐ టవర్' పేరుతో ఖాజాగూడలోని సర్వే నంబర్ 19 ప్రాంతంలో 10 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం చేపట్టారు. దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. అయితే నిర్మాణం చేపట్టిన 10 ఎకరాల్లో 3 ఎకరాల 24 గుంటలను ఆర్పీసింగ్ గతంలోనే తన కుమార్తె చేతన కౌర్ పేరిట గిఫ్ట్ డీడ్ చేశారు.ఆమె మృతి అనంతరం ఆమె భర్తకు తెలియకుండానే భూమిని డెవలప్‌మెంట్‌కు అప్పగించారని బాధితులు చెప్పారు. దీంతో ఐ టవర్ బిల్డింగ్ వివాదంలో చిక్కుకుంది. భూమి యజమాని.. బిల్డర్ మధ్యలో వచ్చిన విభేదాలకు ప్లాట్ల కొనుగోలుదారులు బలయ్యారు. అయితే ఈ విషయం కాస్తా కోర్టుకు చేరడంతో కొనుగోలు చేసిన సుమారు 672 మంది బాధితులు కోర్టు కేసులతో, బ్యాంకు రుణాలు రాక లబోదిబోమంటున్నారు.

# లంబోదరా..లడ్డూ మాయమాయెరా.!



**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త**

గణపతి మండపాల నిర్వాహకులకు మరో పెద్ద సమస్య వచ్చి పడింది. వినాయక మండపాల్లో దొంగలు పడుతున్నారు.. అలా అని హుండీలోని డబ్బో.. వినాయకుడి మెడలోఉన్న నోట్ల దండో.. విలువైన వస్తువులో మాయం కావడం లేదు. వినాయకుడి చేతిలో ఉండాల్సిన లడ్డూ రాత్రికి రాత్రే మాయం అవుతోంది. పవిత్రంగా భావించే గణేష్ లడ్డూను కూడా చోరీ చేస్తున్నారు కొందరు ఆకతాయిలు. మండపాల్లోనే నిర్వాహకులు అర్ధ రాత్రి వరకు కాపలాగా ఉంటున్నా.. దొరికిన చిన్న గ్యాప్లోనే కొట్టేస్తున్నారు కొందరు ఆకతాయిలు. వినాయకుడి లడ్డు దొంగిలించి తింటే..అదృష్టం వరిస్తుందంటూ ప్రచారం చేసుకుని మరీ చోరీలకు పాల్పడుతున్నారు. కొందరు లక్షల రూపాయలు వెచ్చించైనా సరే వేలంలో లడ్డూను దక్కించుకోవాలని చూస్తుంటే.. కొందరు మాత్రం అప్పనంగా దొంగిలించి సొంతం చేసుకోవాలని చూస్తున్నారు. వినాయక చవితి జరిగి ఐదు రోజులు కూడా గడవకముందే..నగరంలో పలు చోట్ల మండపాల్లో లడ్డూలు చోరీ అయ్యాయి. నిజాంపేటలో రెండు చోట్ల, కీసర పరిధిలో ఓ మండపంలో, వనస్థలిపురం విజయపురి కాలనీలోని ఓ మండపంలో లడ్డూలు చోరీ అయ్యాయి. మండపాల నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు లడ్డు చోరీ చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. వినాయకుడి చేతిలో ఉన్న లడ్డూను దోచుకెళ్లి తింటే అదృష్టం వరిస్తుందని ఓ తప్పుడు ప్రచారం కూడా ఉంది. కేవలం ఇందుకోసమే లడ్డూలు దొంగిలించే వాళ్లు కొందరైతే.. మండపాల మధ్య ఉన్న పోటీ, వైరంలో భాగంగా తెలిసిన వ్యక్తులే కావాలని లడ్డూ చోరీ చేస్తున్నారు.దీంతో మండపాల నిర్వాహకులు తలలు పట్టుకుంటున్నారు. అర్ధరాత్రి, తెల్లవారు జాము వరకు మండపంలోనే కాపలా ఉంటున్నా, మండపం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా.. అదును చూసుకుని లడ్డూ దొంగిలిస్తున్నారని వాపోతున్నారు మండపాల నిర్వాహకులు.

10 రోజుల పాటు విశిష్ట పూజలు అందుకునే వినాయక లడ్డూకి కూడా ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. వేలంలో లడ్డూను సొంతం చేసుకోవాలని.. ఇందుకు లక్షలు ఖర్చు అయినా పర్వాలేదని కొందరు భావిస్తుంటారు. వినాయకుడి లడ్డూ సొంతమైతే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. మండపాల నిర్వాహకులు కూడా లడ్డూ వేలం ద్వారా వచ్చే డబ్బులపైనే ఆధారపడి మండపాలు పెడుతుంటారు. వేలంలో వచ్చిన డబ్బులతోనే మండపం నిర్వహణ ఖర్చు లన్నీ చూసుకుంటుంటారు. ఉన్నఫలంగా లడ్డూ మాయం అవుతుంటే మండపాల నిర్వాహకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.కొన్ని మండపాల వద్ద ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, మరికొన్ని మండపాల్లో నిర్వాహకులు షిఫ్ట్‌ల వారీగా కాపలా ఉంటున్నారు. నిద్రవస్తున్నా చంపుకుని మరీ కాపలాఉంటున్నారు. పోలీసులు సైతం మధ్య రాత్రుల్లో మండపాల వైపు రౌండింగ్ వేస్తున్నారు. అయినా కొందరు ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. నిజానికి వినాయక మండపాల్లో లడ్డూ చోరీలు కొత్తేం కాదు. గతేడాది కూడా ఇలాంటి చోరీలే జరిగాయి. ఈ ఏడాది కేవలం 3,4,5 రోజుల వ్యవధిలోనే మళ్లీ లడ్డూ చోరీలు షురూ అయ్యాయి. గతంలో జరిగిన చోరీలపై ఫిర్యాదు చేసినా పోలీసులు పెద్దగా పట్టించుకోకపోవడంతో లడ్డు దొంగతనం జరిగితే కూడా కేసులు పెట్టాలా అని లైట్ తీసుకోవడం వల్లే ఆకతాయిలు మరింత రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



శారాదమల్లేష్‌కు ప్రజల కథ నా ఆత్మకథ పుస్తకాన్ని అందజేస్తున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

### శారదా మల్లేష్‌కు ప్రజల కథ నా ఆత్మకథ పుస్తకాన్ని


## అందజేసిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**తార్నాక, ఆగస్టు 31 ప్రభాతవార్త :** మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తన జీవిత ప్రయాణాన్ని, కష్టసుఖాలను అన్ని విడమర్చి చెబుతూ రాసిన "ప్రజల కథ నా ఆత్మకథ "మహా గ్రంధాన్ని బీజేపీ నాయకులు శారద మల్లేష్ దంపతులుకు అందజేశారు. ఈ సందర్భంగా శారద మల్లేష్ మాట్లాడుతూ ఈ పుస్తకంలో లో చాలా విషయాలను పొందుపరచడం జరిగింది. ఎంతోమంది జీవితాలకు సంబంధించి తన జీవితంలో ఎన్నో స్ఫూర్తి పొందిన,విషయాలను, పేరణ కలిగించే విషయాలు ఉన్నాయన్నారు. మాతోపాటు చాలామంది కూడా ఈ విషయాన్ని తెలియడం కోసం ఇంకా కొన్ని పుస్తకాలను ఇతరులకు పంపిణీ చేస్తామని చెప్పారు.

## ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షిస్తున్నాయి

### -రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

**చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షి స్తున్నాయని, ప్రధాన మంత్రిగా నరేంద్రమోదీ ముందుజాగ్రత్తగా నష్టనివారణ చర్యలు తీసుకుంటున్నారని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం అడిక్‌మెట్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ ఆద్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేడియో కార్యక్రమం మన్ కి బాత్ 125వ ఎపిసోడ్‌లో ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడారు. కార్యక్రమంలో బిజెపి మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ మహంకాళిజిల్లా అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్, ఆర్.శేష సాయి, కొన్ని వారాలుగా దేశంలో వరదలు, కొండచరియలు విరిగిపడడం వల్ల జరిగిన భారీ విధ్వంసం, ప్రాణనష్టంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు, పొలాలు నాశనం కావడం, కుటుంబాలు తుడిచి పెట్టుకుపోవడం, వంతెనలు, రోడ్లు కొట్టుకుపోవడం వంటి సంఘటనలు ప్రతి భారతీయుడిని బాధపెట్టాయని అన్నారు. ఇటీవల వారాల్లో చాలా రాష్ట్రాల్లో ఇళ్లు ధ్వంసమయ్యాయని, పంటలు నష్టపోయాయని, వంతెనలు, రహదారులు కొట్టుకుపోయాయని గుర్తుచేశారు. తమ సన్నిహితులను కోల్పోయిన కుటుంబాల బాధ దేశమంతటికీ సర్వసాధారణమని పేర్కొన్నారన్నారు.



మన్‌కీబాత్‌ను వీక్షిస్తున్న లక్ష్మణ్

# యుద్ధ సంక్షోభంలో సంఘీభావం ముఖ్యం

### మానవ హక్కుల నేత హరగోపాల్

**సైఫాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మానవ యుద్ధ సంక్షోభ కాలంలో సానుభూతి కంటే సంఘీభావం ఎంతో ముఖ్యమని, మానవ హనం జరగని హక్కులు కాలరాయబడని సమాజాన్ని కాంక్షించాలని, అందకు మనమంత సంఘటితంగా పోరాడాలని మానవ హక్కుల వేదిక నాయకుడు ప్రొఫెసర్ జి.హరగోపాల్ పిలుపునిచ్చారు. దొంతం చరణ్ రచించిన 'సాక్ష్యం' అనే కవితా సంపుటిని ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఒక సున్నితమైన వ్యక్తి బలమైన కవిత్వాన్ని రాశారని,పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయెల్ చేస్తున్న మారణకాండకు బలవుతున్న పిసి పిల్లల, తల్లుల ఘోషను తన గుండెకు హత్తుకున్నారని ఆయన చెప్పారు. నాడు ఒయుకు పాలస్తీనా అధినేత వస్తే గొప్ప సత్కారం చేయడం జరిగిందని, నేడు పాలస్తీనా పేరుఎత్తితే అరెస్టులు జరుగుతున్నాయని, కవితలు రాస్తే దేశ ద్రోహులుగా చూస్తున్నారని ఆరోపించారు. శాంతి చర్చల కోసం ఢిల్లీ వెళితే ఇద్దరూ విద్యార్థులను బట్టలు ఊడతీసి పోలీసులు కొట్టారని, బస్తర్‌లో అమాయకులైన ఆదివాసీలపై మారణకాండ జరుగుతున్నదని హరగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. మానవీయ సమాజం నిర్మాణం కోసం నేటి యువత కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు మహేష్ వెల్పుల అధ్యక్షత వహించగా, ప్రముఖ కవి పుప్పాల శ్రీరామ్, రచయిత్రి లావణ్య, ప్రియాంక, అరుణ, పుస్తకం కవి చరణ్ పాల్గొన్నారు.




సాక్ష్యం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ జి.హరగోపాల



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ హౌస్ అరెస్ట్

**మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లి మీద కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా ఎంపి రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు తీవ్రంగా నిరసిస్తూ దిష్టి బొమ్మ దహనం చేసే కార్యక్రమానికి వెళ్తున్న సమయంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని ముందు జాగ్రత్తగా మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ,కాంగ్రెస్ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లిని దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

### వీకెండ్ స్పెషల్ డ్రైవ్‌లో..

## పోలీసులకు చిక్కిన 319 మందుబాబులు

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మద్యం తాగి రోడ్లపైకి రావద్దని పోలీసులు ఎంత హెచ్చరించినా మందుబాబుల్లో మార్పు రావడం లేదు. మద్యం మత్తులో ప్రమాదాలకు గురైతే తమతోపాటు సాటి వాహనదారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఈ క్రమంలో మందుబాబులపై సైబరాబాద్ పోలీసులు కొరడా ఝుళిపించారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో శనివారం రాత్రి స్పెషల్ డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 319 మంది మందుబాబులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో 245 టూ వీలర్, 12 త్రి వీలర్, 58 ఫోర్ వీలర్ వాహనాలతో పాటు 4 భారీ వాహనాలు ఉన్నాయి. పట్టుబడ్డ వారిని న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని పోలీసులు వెల్లడించారు. మద్యం సేవించి పోలీసులకు పట్టుబడిన వారిలో ఎక్కువ శాతం 20 నుంచి 40 సంవత్సరాల వయస్సు వారు ఉన్నట్లు పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని.. డ్రంకన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారికి జరిమానాతో పాటు పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

# ఉత్సాహంగా జిహెచ్ఎంసి "ఇండీ పప్పీ మేళా "

*** నిస్సహాయక వీధిశునకాలకు చేయూత**
*** అన్ని జోన్లలో నిర్వహిస్తాం**
*** కమిషనర్ ఆర్.వి.కర్ణన్**

**హైదరాబాద్, ఆగస్టు 31,ప్రభాతవార్త:** ప్రభాకరుని రాకతో ప్రజ్వలిస్తు లేలేత బంగారు కిరణాలు భూమాతను తాకుతున్న శుభోదయానా కాసు బ్రహ్మానందరెడ్డి పార్క్‌లో ఆదివారం ఎప్పటి లాగే పక్షుల కిలకిల రాగాలు, ప్రకృతి పరిమళాలతో పాటు, చిన్నచిన్న పాదాలతో, అమాయక చూపులతో దేశీ కుక్క పిల్లలు ఓ ప్రేమగల ఆత్మీయ ఇంటి కోసం ఎదురు చూస్తున్న సరికొత్త దృశ్యాలు ఆవిష్కృతం అయ్యాయి. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండీ పప్పీ మేళా మానవతా భావనకు అద్దం పట్టిన వేడుకలో కనిపించగా ప్రజలను ఆలోచింప జేశాయి."బి ఎ హీరో, అడాప్ట్, డోంట్ షాప్" అనే హృదయాన్ని హత్తుకునే నినాదంతో, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి ఈ ఇండీ పప్పీ దత్తత మేళాను ప్రారంభించారు. దత్తత మేళాలో వాక్సినేషన్ పూర్తిచేసుకుని పూర్తి ఆరోగ్యంగా ప్రేమతో నిండిన 35 మంది దేశీ కుక్క పిల్లలను ప్రజల ముందు ప్రదర్శనకు జీహెచ్ఎంసీ వెటర్నరీ విభాగం ఉంచింది. అందులో 22 పప్పీలు ప్రేమతో కూడిన కుటుంబాల్లోకి అడుగుపెట్టాయి. ప్రతి దత్తత ఒక మౌన విప్లవం, ఒక ప్రేమపూరిత వాగ్దానం సూచికగా నిలిచింది. దత్తత అంటే కేవలం స్వీకరణ కాదు ఆత్మీయత, బాధ్యత, ప్రేమతో కూడిన బంధం," అని కమిషనర్ ఆర్ వి కర్ణన్ పేర్కొన్నారు. షేక్‌పేట నివాసి చింతకుంట రాజుకు మొదటి పప్పీని స్వయంగా కమిషనర్ అందజేసి అభినందించారు. దేశీ కుక్కల ప్రత్యేకతలను, విశేషాలను కమిషనర్ ఆర్ వి కర్ణన్ వివరించారు. వీటి సహజ శక్తి, తెలివితేటలు, తక్కువ నిర్వహణ అవసరం, స్థానిక వాతావరణానికి సులభంగా అలవాటు పడతాయని చెప్పారు. వీధి కుక్కల సంఖ్యను తగ్గించడమే కాకుండా, వాటికి సురక్షితమైన జీవితాన్ని కల్పించడమే లక్ష్యంగా ఈ మేళాలను జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. దత్తత మేళాలను అన్ని జోనల్ సర్కిళ్లలో విడతలవారిగా నిర్వహించనున్నట్లు కమిష నర్ ప్రకటించారు.



దేశీకుక్కపిల్లలను అందజేస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, జోనల్ కమిషనర్ అనురాగ్‌జయంతి తదితరులు

ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ వి.సమ్మయ్య, చీఫ్ వెటర్నరీఆఫీసర్ డా. అబ్దుల్ వకీల్, డిప్యూటీ డైరెక్టర్ డా. చక్రపాణిరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డా. వివేకానంద్, పిఆర్ఓ మామిండ్ల దశరథం, వెటర్నరీ అధికారులు, ఎనిమల్, డాగ్

## అంగరంగవైభవంగా గణేశ్ నిమజ్జనం

-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



సాంస్కృతికకార్యక్రమాలతో గణపతిని నిమజ్జనానికితరలిస్తున్న భక్తులు

**చౌటకూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులో ఆదివారం వినాయక నిమర్జనం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంతో ప్రతిష్ఠించిన వినాయకుడిని 5 రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆదివారం అందంగా అలంకరించిన వాహనంలో ప్రతిష్ఠించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, భజనలు చేస్తూ గజాననుడిని నిమజ్జనానికి తరలించారు. గ్రామంలోని పార్కుల రామ్‌రెడ్డి ఇంటి ముందర ఏర్పాటు చేసిన గణేష్ మండపం నుంచి వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. వినాయక నిమర్జనోత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామంలో వినాయక నామస్మరణతో మారుమ్రోగింది.

## వినాయకుడిని దర్శించుకున్న కార్పొరేటర్

**రామచంద్రాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ, సాయినగర్ కాలనీ, కాకతీయనగర్ కాలనీ, రామచంద్రారెడ్డినగర్ కాలనీ, భెల్ స్నేహ లేక్‌వ్యూ అపార్ట్‌మెంట్స్, భారతీనగర్ డివిజన్ పరిధిలోని మాక్ సొసైటీ, బాంబే కాలనీలతో కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పూజలు అందుకుంటున్న గణనాథులను రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ దర్శించుకుని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## విద్యార్థుల అభివృద్ధికి అండగా ఉంటా

-చిమ్ముల నరేందర్‌రెడ్డి



విద్యార్థులతో చిమ్ముల నరేందర్‌రెడ్డి

**గుమ్మడిదల, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
విద్యార్థుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని.. అనంతారం గ్రామ మాజీ ఉపసర్పంచ్, సిజిఆర్ ట్రస్ట్ వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్‌రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్త షూలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ఇలాంటి సహాయాలు, సహకారాలు కొనసాగించాలన్నారు. ఈవిధమైన కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు, విద్యాభివృద్ధికి మేలైన ఉదాహరణ అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్‌నాయక్, సుజాత, నాయకులు యాదిరెడ్డి, గోపాల్, మహేష్ యాదవ్, లక్ష్మణ్, సాయిరెడ్డి, రమణ, నర్సింలు, సాయిగౌడ్, దాసు, కుమార్, రాజేష్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

-ముస్లిం మతపెద్దలతో ఎస్ఐ దోమ సుజిత్



ముస్లిం మతపెద్దలకు సూచనలు చేస్తున్న ఎస్ఐ దోమ సుజిత్

**న్యాల్‌కల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
సెప్టెంబరు మాసంలో జరుపుకునే మిలాద్-ఉన్-నబీ పండగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని ఎస్ఐ దోమ సుజిత్ సూచించారు. ఆదివారం మండలంలోని హద్నూర్ గ్రామంలోని పోలీసు ఠాణాలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముస్లిం మత పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు. ఈ నెల 5న పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ దోమ సుజిత్ సూచించారు.

## ఇంకా తప్పని యూరియా కష్టాలు



చంటిపాపతో యూరియా కోసం క్యూలో నిల్చోన్న మహిళ

**చిన్నశంకరంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
రైతన్నను రోజురోజుకూ యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. పొద్దస్తమానం పడిగాపులు పడినా యూరియా బస్తాలు దొరకడం లేదు. పొలం పనులు వదిలి యూరియా కోసం కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. చిన్నశంకరంపేట మండలం జంగరాయి సహకార సంఘం వద్దకు యూరియా వచ్చిందని సమాచారం రావడంతో పెద్ద ఎత్తున రైతులు అక్కడికి చేరుకున్నారు. చంటి బిడ్డను ఎత్తుకొని జంగరాయి తండాకు చెందిన మహిళా యూరియా కోసం నిల్చుంది. జోరు వానలు కురిసి పంట నష్టపోయిన బాధలో ఉంటే ఉన్న కాస్తపొలాన్ని కాపాడుకుందామంటే యూరియా దొరకక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు.

## ఇంగ్లీష్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**అల్లాదుర్గం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో తాత్కాలిక ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించేందుకు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి పేర్కొన్నారు. బిఈడి అర్హత కల్గిన మహిళలతో పాటు టెట్ అర్హత ఇంగ్లీష్ మెథడ్ కల్గిన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ సాయంత్రం లోగా అభ్యర్థులు తమ ధరఖాస్తులను అందచేయాలని సూచించారు.

# రైతులకు ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలి

-మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

**పాపన్నపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన భారీవర్షాల మూలంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరాకురూ.25వేల చొప్పున, ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.25లక్షల చొప్పున చెల్లించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, ఈమేరకు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డితోకలిసి పాపన్నపేట మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో వరదలవల్ల దెబ్బతిన్న పొలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా వరదల వల్ల ఇరువురు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు, వరదల్లో చిక్కుకొని విద్యుత్‌స్తంభాలపై ఉండి నాలుగు గంటల పాటు ఆర్తనాదాలు చేసినవారిని రాష్ట్రప్రభుత్వం రక్షించలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం హెలికాప్టర్ పంపి ఉంటే వారిప్రాణాలుదక్కేవి అన్నారు.పాపన్నపేటమండల పరిధిలో చాలాగ్రామాల్లో రైతులు పంట నష్టపోయారని, అలాగే రోడ్లు, బ్రిడ్జిలు తెగిపోయాయని, ఇంతవరకు తహసీల్దార్ కానీ ఎఈలు కానీ ఇతర అధికారులు కానీ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. రుణమాఫీ కేవలం 40శాతంచేసి చేతులు దులుపుకున్నారని, రైతుబంధు సైతం నామమాత్రంగా వేశారని, రైతులకు యూరియాకూడా అందించలేని దీనస్థితిలో ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా సంఘటన స్థలాలకు వెళ్లి సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని, ప్రభుత్వం రైతులకు ఎంత నష్టపరిహారం అందిస్తుందో వెంటనే ప్రకటన విడుదల చేయాలని ఆమె డిమాండ్‌చేశారు. ఈ సందర్భంగా ఎల్లాపూర్ ఆరేపల్లి కుర్తివాడ మిన్పూర్ ముద్దాపూర్ రామతీర్థం తదితర గ్రామాల్లో పంట నష్టపోయిన పొలాలను ఆమె పరిశీలించి రైతులను పరామర్శించారు. వారివెంట మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్, సోములు, లింగారెడ్డి, కుబేరుడు, బాబాగౌడ్, కిష్టాగౌడ్, సంజీవరెడ్డి, బ్రహ్మం, ఆంటోనీ, సాయిరెడ్డి, తదితర నాయకులతోపాటు రైతులు ఉన్నారు.

## మన్‌కీ బాత్‌ను వీక్షించిన బిజెపి నాయకులు



మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు

**రామచంద్రాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతి మాసం 4వ ఆదివారం నర్వహిస్తున్న మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డి నేతృత్వంలో రామచంద్రాపురంలోని తన నివాస గృహంలో పార్టీ నాయకులు వీక్షించారు. కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి, 302 బూత్ అధ్యక్షులు రాజు, బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, బీజేవైఎం నాయకులు అనిశ్‌రెడ్డి, జి మల్లేష్, కృష్ణమూర్తిచారి, రాజేశ్వరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలుచేయాలి

-తపస్ జిల్లా అధ్యక్షులు రఘువర్ధన్‌రెడ్డి




గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారంలోకి రాగానే మొండి చెయ్యి చూపి ఉపాధ్యాయ, ఉద్యోగులకు తీరని అన్యాయం చేస్తుందని తపస్ జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని శిశుమందిర్‌లో ఏర్పాటుచేసిన జిల్లా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు పింగోజు జనార్ధన్, పబ్బతి శ్రీనాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుముల మురళీధర్‌లతో కలిసి ఈనెల 1న నిర్వహించే మన పాఠశాల మన ఆత్మగౌరవం, ఆత్మగౌరవ సభలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన ఇప్పటివరకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తుచేయడం కోసం ఈనెల 1న విద్రోహ దినంగా జరుపుకుంటున్నామన్నారు. హైదారాబాద్‌లో జరిగే సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తపస్ ప్రతినిధులు స్వామిగౌడ్, లింగమూర్తి, ప్రవీణ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లేశం, వివిధ మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## వినాయకులను దర్శించుకున్న ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని ఆయా మండలాల్లో, మున్సిపాలిటీల్లో, గ్రామాల్లో కొలువున్న గణనాథులను పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీల పరిధిలోని జయలక్ష్మి నగర్, కిష్టారెడ్డిపేట్, కృష్ణ నగర్, ఇక్రిశాట్ కాలనీ, బిఆర్ కాలనీ, సాయి కాలనీ, రామచంద్రాపురం ప్రాంతాల్లోని స్నేహ అపార్ట్‌మెంట్స్, ఘనసేన, రామచంద్రాపురం, రెడ్డినగర్, సండే మార్కెట్‌లలో కొలువున్న వినాయకులను ఆదర్శ్‌రెడ్డి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదర్శ్‌రెడ్డి వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## అరుణ్‌రాజ్‌ను సన్మానించిన హిందూవాహిని



అరుణ్‌రాజ్‌శేరికార్‌ను సన్మానిస్తున్న హిందూవాహిని బాధ్యులు

**సిర్గాపూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని హిందూ వాహిని గణేష్ మండపంలోని కొలువున్న వినాయకుడిని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి అరుణ్‌రాజ్ శేరికార్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండపానికి చేరుకున్న అరుణ్‌రాజ్ శేరికార్‌ను మండపం నిర్వాహకులు ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు శంకర్‌పాటిల్, మండల యూత్ అధ్యక్షుల యాదగిరి ముది రాజ్, మాజీ మండల అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, నాయకులు విఠల్‌సాగర్, పండరి, అంబన్న, శ్రీనివాస్, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు మిట్టపల్లి విద్యార్థులు




రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
సిద్దిపేటలో జరిగిన అసోసియేషన్ పోటీలలో జిల్లా పరిషత్ మిట్టపల్లి విద్యార్థులు సత్తా చాటారు. సబ్ జూనియర్స్ గర్ల్స్ ఆర్టిస్ట్‌సింగిల్ యోగాసన విభాగంలో పి.అభినయశ్రీ బంగారు పతకం సాధించారు. సబ్ జూనియర్ బాలుర ఆర్టిస్ట్ సింగిల్ యోగాసనా విభాగంలో 7వ తరగతి చదువుతున్న పి.రామ్‌చరణ్ బంగారు పతకం సాధించారు. సబ్ జూనియర్ బాలుర ఫార్వర్డ్ బెండింగ్ విభాగంలో భానుప్రసాద్ వెండి పతకం సాధించారు. త్వరలో నిర్మల్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. వారికి శిక్షణ ఇచ్చిన పిఈటి రజిని హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి పేదప్రజల పక్షాన నిలబడే బలమైన ప్రజావేదిక

-ఎన్‌హెచ్‌ఆర్‌సి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు డా॥మొగుళ్ళ భద్రయ్య

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
ఎన్‌హెచ్‌ఆర్‌సి అనే సంస్థ దేశం, రాష్ట్రంలో పేద ప్రజల పక్షాన నిలబడే బలమైన ప్రజావేదికగా ముందుకు సాగుతుందని ఆసంస్థ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా అధ్యక్షులు పల్లె రాజుముదిరాజ్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటుచేసిన జాతీయ మానవ హక్కుల కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో పేరుకుపోయిన ఆర్థిక అసమానతలను, రాజకీయ, విద్య, వైద్యరంగాలలో సమానత్వం సాధించడం కోసం ఎన్‌హెచ్‌ఆర్‌సి ఒక బ్రహ్మాస్త్రంలాగా పనిచేస్తుందన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సిని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సిద్దిపేట జిల్లా ఎన్‌హెచ్‌ఆర్‌సి అధ్యక్షులుగా పల్లె రాజుముదిరాజ్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా అనిల్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రవిను నియమించి జాతీయ మానవహక్కుల కమిటీ అత్యున్నత విలువగల ఐడి కార్డులను అందజేశారు. కార్యక్రమంలో చిన్నకోడూరు మండల ఎన్‌హెచ్‌ఆర్‌సి అధ్యక్షులు దానబోయిన శంకర్. కొండం శ్రీనివాస్‌రెడ్డి, బూర ముక్తేశ్వర్, అజయ్‌లు పాల్గొన్నారు.

# వేదాలు చదవాలి, చదివించాలి

-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 31 (ప్రభాతవార్త):**
మన ప్రాచీన కాలంలో ఉన్నటువంటి ధర్మమే ఇప్పుడు కూడా మనము ఆచరిస్తున్నామని, ప్రతి ఒక్కరూ వేదాలను చదవాలి, చదివించాలి, వినిపించాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణానికి చెందిన డాక్టర్ వాసవచారి ఆధ్వర్యంలో నిగమ నీడం సౌజన్యంతో ఆదివారం గజ్వేల్‌లో గాయత్రి మహా యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, చిదానంద సరస్వతి స్వామీజీ, డాక్టర్ ఆకుల నరేష్‌బాబులు మాట్లాడుతూ వైదిక ధర్మం అంటే కొత్తది కాదని, మనకు ప్రాచీనకాలంలో ఉన్నటువంటి ధర్మమే ఇప్పుడు కూడా ఆచరిస్తున్నామని, చాలామందికి ఆర్యసమాజం అంటే ఏదో అనుకుంటారు కానీ దయానందస్వామి మానవజాతి నిర్మాణం అంటే మనుషులు జీవించేటటువంటి ఒక విధానమని, అదే వేద సారాంశం అని చెప్పడం జరిగిందన్నారు. వేదాలు అనేవి మరుగునపడ్డాయి కాబట్టి వాటిని సమాజం ముందుకు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా యజ్ఞంలో పాల్గొనాలన్నారు. అనంతరం నిగమనీడం వేద పాఠశా లకు డాక్టర్ వాసవచారి కృష్ణుని, గోమాత విగ్రహా లను బహూకరించారు. కార్యక్రమంలో గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీచైర్మన్‌లు ఎన్‌సి. రాజమౌళి, గాడిపల్లి భాస్కర్, కోమటిబండ వెంకట్‌రెడ్డి, చేతిరెడ్డి లింగారెడ్డి, సత్యదేవ్ పండిత్, అమరేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేశం, సద్గుణచారి, నిగమనీడం వేదపాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానాలు ఓ వైపు-నిమజ్జనాలు మరో వైపు

**న్యాల్‌కల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
గణేష్ నవరాత్రులను పురష్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో కొలువుదీరిన పార్వతీదేవి తనయుడు తొలిపూజలందుకునే వినాయకుడు భక్తులతో నిత్యపూజలందుకుంటున్నాడు. గ్రామాల్లో ప్రత్యేకంగా మండపాలు ఏర్పాటుచేసి, ఆలయాల్లో గజాననుడికి ప్రతిష్ఠించుకుని నిత్యం ఉదయం, సాయంత్రం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద చిన్నారులు, యువకులు సాంస్కృతిక కార్యక్రమాలు, పెద్దలు భజన కార్యక్రమాలు, మహిళలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఓవైపు కొనసాగుతుండగా 5రోజులు భక్తులచే పూజలందుకున్న ఏకదంతుడు గంగమ్మతల్లి ఒడికి (నిమజ్జనానికి) పయనమయ్యాడు. అందంగా అలంకరించిన వాహనాల్లో బొజ్జ గణపయ్యను ప్రతిష్ఠించుకుని భజనలుచేస్తూ, నృత్యాలుచేస్తూ వక్ర తుండుడికి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు.

## విబిఆర్ లేక్‌వ్యూలో రూ.4.86లక్షలకు 2లడ్డు



రూ.2.71లక్షలకు లడ్డును దక్కించుకున్న మహిళాభక్తురాలు

**రామచంద్రాపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో విబిఆర్ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్‌లో 5 రోజులు పూజలు అందుకున్న వినాయకుడి చేతిలోని రెండు లడ్డూలను ఆదివారం వేలం వేయగా 4.86లక్షల రూపాయలకు భక్తులు దక్కించుకున్నారు. మహిళల లడ్డూను వినోద సంగమేష్‌పాటిల్ రూ.2.71లక్షలకు, పురుషుల లడ్డూను మైపాల్‌రెడ్డి అండ్ మాణిక్‌రెడ్డి బ్రదర్స్ రూ.2.15లక్షలకు దక్కించుకున్నారు. వినాయక మండపాలవద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు అపార్ట్‌మెంట్ అధ్యక్షులు మాణిక్‌రెడ్డి తెలిపారు. అందంగా అలంకరించుకున్న వాహనంలో లంబోదరుడిని ప్రతిష్ఠించుకుని భజనలుచేస్తూ రాత్రికి నిమజ్జనం చేశామన్నారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ ప్రధానకార్యదర్శి మహేందర్‌రెడ్డి, కమిటీ సభ్యులు సంగమేష్‌పాటిల్, ప్రమోద్, తిమ్మారెడ్డి, రమేష్, ప్రభాకర్‌రెడ్డి, బాబురావు, ఎల్లయ్యగౌడ్, శివశంకర్‌రెడ్డి, ఆర్కే చౌదరి, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో విజయం మాదే

-బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు గోవర్ధన్‌రెడ్డి



సమావేశంలో బిజెపి మండల నాయకులు

**గుమ్మడిదల, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల బిజెపి మండల శాఖ మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం మన్ కీ బాత్ 125వ భాగం కార్యక్రమాన్ని రామ్‌రెడ్డి బాయ్ గ్రామంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు గోవర్ధన్‌రెడ్డి సీనియర్‌నాయకులు ఇంద్రసేనారెడ్డి, జిల్లా కిసాన్ మొర్చా ఉపాధ్యక్షులు అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పలు అంశాలు పరిగణనలోకి తీసుకొని ఎజెండా అంశాలను తీర్మానం చేసి తీర్మానంపై ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త నడుచుకోవాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామగ్రామాన బిజెపి జెండా ఎగరాలని ప్రతి బిజెపి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి రాష్ట్ర అధ్యక్షునికి, గుమ్మడిదల మండల ముఖ్యమైన పదవులు బహుమతిగా అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కోఆర్డినేటర్ సరిగారి వీరారెడ్డి, కార్యవర్గ సభ్యులు ముత్యాలగౌడ్, వెంకట్రాంరెడ్డి, అమ్మగారి అనిల్‌రెడ్డి, గంగగౌడ్, నాయకులు సింగరి రాజన్న, బూత్ అధ్యక్షులు, భాగయ్య జనార్ధన్‌రెడ్డి, శ్యామల మహేందర్‌రెడ్డి, బొల్లారం అంజిరెడ్డి, శ్రావణ్‌గౌడ్, ఆర్ఎస్ఎస్ వక్త, ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 5నుంచి దాదా హజ్రత్ ఉర్సు ఉత్సవాలు

-ఉత్సవాలకు ముస్తాబైన దర్గా



సింగూర్‌లో ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన దర్గా దృశ్యం

**పుల్‌కల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సింగూర్ గ్రామంలో ఈ నెల5వ తారీఖు నుంచి 7వ తేదీ వరకు దాదా హజ్రత్‌దర్గా 80వ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దర్గా పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సాహెబ్ ఒక ప్రకటనలో తెలిపారు. దర్గా ఉత్సవాలకు కులమతాలకు అతీతంగా భక్తులు చేరుకుని దర్గాను దర్శించుకుంటూ ఉంటారన్నారు. 6న వాలీబాల్‌పోటీలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం నాతే మై ఫీల్ సహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. దర్గా ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా అన్నసాగర్ పీఠాధిపతి హజ్రత్ సుఫీ షా మహ్మద్ ఖలీల్ హుస్సేన్ ఉర్ఫ్ జహీద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీలు పాల్గొంటారన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొనాలని, దర్గాకు చేరుకునే భక్తులకు అసౌకర్యం కల్గకుండా తగు ఏర్పాట్లు పూర్తిచేశామని పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శి శైలేష్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

-ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్

**మర్కుక్, ఆగస్టు 31, ప్రభాతవార్త:**
జగదేవ్‌పూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి శైలేష్‌పై సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని ఎంపిటిసిల ఫోరం మర్కుక్ మండల మాజీ అధ్యక్షుడు రాజబోయిన కృష్ణయాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో 18 నెలలుగా గ్రామపంచాయతీలకు తమ సొంత డబ్బును పారిశుధ్యం, వీధి దీపాలకు ఖర్చు చేస్తూ ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పనిచేస్తున్న కార్యదర్శిపై సస్పెన్షన్ వేటువేయడం తగదన్నారు. గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి పంచాయతీ కార్యదర్శులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయకుండా కార్యదర్శులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇటీవల తిమ్మాపూర్‌లో డెంగ్యూమరణాలకు ప్రధాన కారణమైన వైద్యాధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా గ్రామపంచాయతీ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటువేయడం పట్ల తీవ్రంగా మండిపడ్డారు.